
# గిరిజనులకు అన్ని వ్యవస్థల్లో 10శాతం రిజర్వేషన్ అమలు చేస్తాం

శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్




**తెలంగాణ వీణ,మిర్యాలగూడ ...**
తెలంగాణ రాష్ట్రంలో గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ అన్ని వ్యవస్థ లలో అమలు చేసి చూపుతామని శాసనమండలి సభ్యులు కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. గురువారం ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నివాసంలో టి.ఆర్.జి.ఎస్ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 24, 25 తేదీలలో నిర్వహించే రాష్ట్ర శిక్షణ తరగతుల కరపత్రాలను ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు రవి నాయక్ తో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారాలు మాట్లాడే గోర్ బోలి భాషను జాతీయ భాష గుర్తించాలని తెలంగాణ అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్రానికి పంపిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో రావడానికి గిరిజనుల పాత్ర ముందు స్థానం ఉందన్నారు. గిరిజనుల సమస్యలపై పనిచేస్తున్న నాయకులు కార్యకర్తలు టి ఆర్ జి ఎస్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక శిక్షణ తరగతులలో అనేక అంశాలపై అధ్యయనం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్ర శంకర్ నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రమావత్ నరేష్ నాయక్, భాగ్య నాయక్, జిల్లా అధ్యక్షులు అఖిల్ నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు నేనావత్ అశోక్ నాయక్, వినోద్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# వారం రోజుల్లో పైప్ లైన్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటి అందించాలి





-వాడపల్లి గ్రామ సమస్యలపై అధికారులు, గ్రామ ప్రజలతో సమీక్ష సమావేశం...

ఎమ్మెల్యే బిఎల్ఆర్

**తెలంగాణ వీణ,మిర్యాలగూడ ....**
నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వాడపల్లి గ్రామంలో త్రాగు నీటి సమస్యపై మిషన్ భగీరథ, ఆర్డబ్ల్యూఎస్ & ఎలక్ట్రికల్,అధికారులతో మరియు సిమెంట్ ఇండస్ట్రీస్ మేనేజ్మెంట్స్ తో కలసి గ్రామస్థుల సమక్షంలో సమావేశం అయిన శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వాడపల్లి గ్రామంలో మరియు పరిసర ప్రాంతాల్లో త్రాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండడంతో ప్రత్యేక పైప్ లైన్స్ ఏర్పాటు చేసి త్రాగు నీటిని అందించాలని అధికారులను సూచించారు. అలాగే గ్రామస్థులతో మాట్లాడి కరెంట్ సమస్యల గురించి అడిగి తెలుసుకొని సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని



సూచించారు. అలాగే గ్రామంలో త్రాగునీటి కోసం పైప్ లైన్స్, మోటార్స్ ఏర్పాటు చేయడంతో పాటు శివాలయం, లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయాల పరిసరాలలో పార్కింగ్ కోసం స్థలాన్ని పూర్తిగా మట్టి పోయించి లెవల్ చేయాలని అలాగే నిరుపేద కుటుంబానికి వివాహ శుభకార్యాలకు ఉపయోగ పడేలా పరిసరాలను శుభ్రం చేసి ఏర్పాటు చేయాలని అంబుజా సిమెంట్స్ యాజమాన్యానికి సూచించారు. అలాగే ప్రసిద్ధి చెందిన మరో దేవాలయం గంగమ్మ తల్లి దేవాలయం పరిసరాలలో కూడా పూర్తిగా మట్టి పోయించి లెవల్ చేయించాలని వారికి సూచించారు. ప్రజా పాలనలో ప్రజలు తమ సమస్యలు విన్నవించుకునేందుకు అధికారుల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా అధికారులనే తమ దగ్గరకి తీసుకొని వచ్చాము అని అన్నారు. మేము నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటామని.. నియోజకవర్గంలో ఎలాంటి సమస్య వచ్చినా మేము ముందుంటామని అన్నారు. నేరుగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ తమ గ్రామానికి వచ్చి సమస్యలు తెలుసుకున్నందుకు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



**తెలంగాణ వీణ,టేక్మాల్ ....**
పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని గౌరవ తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారి కూతురు త్రిష రాజనర్సింహ అన్నారు. గురువారం రోజు టేక్మాల్ మండలం పరిధిలోని కుసంగి గ్రామానికి చెందిన పీరని ప్రమీల అనే పేద మహిళలకు రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు.టేక్మాల్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్ వారి యొక్క కుటుంబ పరిస్థితిని త్రిషమ్మ గారికి వివరించారు. వెంటనే స్పందించిన త్రిషమ్మ రాజనర్సింహ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ ఆర్థిక సహాయం అందజేశారు.అడిగిన వెంటనే ఆర్థిక సహాయం అందజేసిన త్రిషమ్మ గారికి యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సంగమేశ్వర్ గౌడ్ కుసంగి గ్రామ పెద్దలు,యువజన నాయకులు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కో ఆప్షన్ సభ్యులు యూసుఫ్, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు రామగాళ్ల అంజయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు సుబ్బారావు,పెద్దలు మొగుల్ రెడ్డి,నారాయణ గౌడ్,డాకూరి లక్ష్మయ్య,సత్య గౌడ్,బేగరి గోపాల్, బాలుసాయిని పొచయ్య,బుడ్డోళ్ల సంగయ్య,కర్రోల్ల మొగులయ్య,యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్ గౌడ్,ఆంజనేయులు గౌడ్,రాజు, గంగయ్య ,యాదయ్య,బాల్ రాజు,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మత విద్వేష రాజకీయాలను తిప్పికొట్టాలి.

-సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి.




**తెలంగాణ వీణ,మహబూబాబాద్ జిల్లా**
దేశాన్ని మతపరంగా విభజించాలనే కుట్రలో బిజెపి పాలకులు ఉన్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయ సారధి ఆరోపించారు. కురవి మండలంలో సిపిఐ 9వ మహాసభల్లో ఆయన మాట్లాడుతూ, “బిజెపి అధికారాన్ని నిలబెట్టుకోవడానికే మత విద్వేషాలను రెచ్చగొడుతోంది. ఇది మన దేశ సంప్రదాయాలపై దాడి” అని అన్నారు. అయితే ప్రజలు మత సామరస్యం, జాతీయ ఐక్యతను పరిరక్షించేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. “మతరహిత రాజ్యంగా భారత స్వరూపాన్ని నిలబెట్టుకోవాలంటే, మానవతా విలువలకు కట్టుబడిన వామపక్షాలను బలోపేతం చేయాలి” అని సూచించారు.

**-అధికారం కోసం పూటకో పార్టీ మారే నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పాలి.**
“రాజకీయ సిద్ధాంతాలకు గౌరవం లేకుండా, అధికారం కోసం పూటకో పార్టీ మారే నాయకులను ప్రజలు తగిన బుద్ధితో గమనించాలి” అని సిపిఐ నేత బి విజయ సారధి విమర్శించారు. కురవి మండల మహాసభల్లో ఆయన మాట్లాడుతూ, “ఇలాంటి నేతలు ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే కాక, ప్రభుత్వ యంత్రాంగాన్ని మోసం చేస్తున్నారని” అన్నారు. వాస్తవ సమస్యల పరిష్కారం కోసం పోరాడే పార్టీలు మాత్రమే ప్రజలకు నిజమైన మార్గదర్శకులని అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాటాలే కమ్యూనిస్టు ఉద్యమ జీవం అని స్పష్టం చేశారు.

**-సిపిఐ మహాసభల్లో కొత్త నాయకత్వ ఏర్పాటుతో కొత్త ఊపు.**
సిపిఐ కురవి మండల 9వ మహాసభల్లో నూతన నాయకత్వాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నల్లు సుధాకర్ రెడ్డి సహాయ కార్యదర్శిగా, కరణం రాజన్న ప్రధాన కార్యదర్శిగా, బుర్ర సమ్మయ్యను మరో సహాయ కార్యదర్శిగా నియమించారు. ఈ ముగ్గురి నేతృత్వంలో 21మందితో కూడిన కమిటీని సభ ఆమోదించింది. ఈ కమిటీ స్థానిక సమస్యలపై మోహరించి, ప్రభుత్వ ప్రణాళికలను విమర్శించే వ్యూహాన్ని రూపొందించనుంది. రైతు సమస్యలు, గిరిజన హక్కులు, ఉపాధి హామీ సమస్యలు వంటి అంశాలపై చర్యలు చేపడతామని నేతలు తెలిపారు.

**-అయ్యగారిపల్లిలో ఘనంగా సిపిఐ మహాసభ-ప్రజా సమస్యలపై నిశ్చయస్థిరత.**
అయ్యగారిపల్లి గ్రామం వామపక్ష ఉద్యమ చైతన్యానికి వేదికైంది. సిపిఐ 9వ మహాసభలు ఘనంగా జరిగాయి. సభను నల్లు అమృతా రెడ్డి అరుణ పతాకాన్ని ఎగురవేస్తూ ప్రారంభించారు. బోల్లం ఉప్పాలయ్య, బుర్ర సమ్మయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో జిల్లా స్థాయి నాయకులు స్థానిక సమస్యలపై ప్రభుత్వాల వైఫల్యాలను బహిర్గతం చేశారు. ముఖ్యంగా భూసేకరణ, రేషన్ లోపాలు, పింఛన్ సమస్యలపై స్పందన లేదని విమర్శించారు.

**-ప్రజా సమస్యలపై కమ్యూనిస్టులే అసలైన పోరాటయోధులు-జిల్లా నేతల ప్రశంస.**
ప్రజల పక్షాన నిలిచే అసలైన ఉద్యమకారులు కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా నేతలు అన్నారు. నెల్లూరు నాగేశ్వరరావు, తురక రమేష్, రామగొని రవి తదితరులు మాట్లాడుతూ, “కమ్యూనిస్టులు ఎప్పటికీ నైతిక విలువల్ని ఆదరిస్తారు. ప్రభుత్వం మారినా, వారి పోరాట దారుణత మారదు” అని అన్నారు. తద్వారా సిపిఐ స్థానికంగా ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించుకుంటోందని అన్నారు. ముఖ్యంగా యువతను ఉద్యమంలోకి తీసుకురావాలన్న సంకల్పాన్ని వ్యక్తం చేశారు.

# ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ అపెక్స్ బాడీ కి నామినేట్ అయినా డాక్టర్ గంగా సాగర్

-జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన పిల్లల వైద్య నిపుణులు

-దేశ వ్యాప్తంగా ఆరుగురిని నామినేట్



**తెలంగాణ వీణ,జగిత్యాల జిల్లా ...**
జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగా సాగర్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సెంట్రల్ అపెక్స్ బాడీ కి నామినేట్ అయినట్టు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ సెక్రటరీ జనరల్ డాక్టర్ సర్బారీ దత్త ఒక ప్రకటన లో తెలిపారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కు సంబంధించిన కాన్ స్టిట్యూషనల్ అమెండ్మెంట్ అండ్ రేటిఫికేషన్ ఫర్ స్టేట్ అండ్ లోకల్ బ్రాంచెస్ చెందిన అపెక్స్ కమిటీ లో దేశ వ్యాప్తంగా ఆరుగురిని నామినేట్ చేయగా అందులో జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగా సాగర్ ను నామినేట్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా పలు వైద్యులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత

-మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు వాల్ పోస్టర్ ను ఆవిష్కరన



**తెలంగాణ వీణ,జగిత్యాల జిల్లా .....**
మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు వాల్ పోస్టర్ ను అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత ఆవిష్కరించారు.జగిత్యాల జిల్లాలోని మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని జగిత్యాల అడిషనల్ కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. ఈ సందర్భంగా ప్రవేశాలకు సంబంధించిన ప్రచార వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మైనార్టీ గురుకుల విద్యాసంస్థల్లో 5వ తరగతి, ఇంటర్ ఫస్టియర్ ప్రవేశాలకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని మైనార్టీ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా గురుకుల విద్యాసంస్థల్లో మెరుగైన వసతులు,విద్యాబోధన అందిస్తున్నట్లు తెలుపుతూ, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఎం డబ్ల్యూ ఓ చిత్రు,ఆర్ ఎల్ సి డాక్టర్ రాజేందర్, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్. మహేందర్ పాల్గొన్నారు.

